టీడీపీ మండల పార్టీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక శుక్రవారం రాత్రి చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగ లో సమావేశమై కమిటీ ఏకగ్రీవ ఎన్నిక చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షునిగా పొందల క్రిష్ణారావు, ఉపాధ్యక్షులుగా బడే గురుమూర్తి, ప్రదాన కార్యదర్శిగా బెందాళం తిరుమల కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పొల్లాయి హరిహరరావు, ఎర్ర చెందు, తట్ట హేమదాసు, కార్యదర్శులుగా తిప్పన మోహనరావు, నర్తు శ్రీలక్ష్మి, కొశాధికారి మమంతి బెహరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర- గార: ప్రతీ ఒక్కరూ యోగాసనాలు నేర్చుకొని,యోగా నిత్య జీవితం లో చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుంది అని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు రాష్ట్రవ్యాప్తంగా యోగా ఉత్సవాలు ఊపందుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో శనివారం గార మండలంలోని చారిత్రక బౌద్ధ క్షేత్రం శాలిహుండంలో యోగాసనాల అభ్యాసన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 21న విశాఖలో మోదీ సారథ్యంలో ఐదు లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం నిర్వహించనున్నాం. ప్రస్తుతం 150 దేశాల్లో యోగా దినోత్సవాన్ని జరుపుతున్నారు,ఇది భారతీయ సంస్కృతిలో వేల సంవత్సరాలుగా ఉన్న ప్రాచీన ప్రక్రియ ,మోదీ కృషివల్లే యోగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది,ప్రపంచ దేశాలకు యోగా ప్రాముఖ్యాన్ని తెలియజేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అని తెలియజేశారు. ప్రతిరోజు యోగాసనాలు వేయటం దినచర్యలో భాగం చేసుకుంటే శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని, శాలిహుండం వంటి రెండవ శతాబ్దం కాలం నాటి బౌద్ధ క్షేత్రంలో ప్రశాంత వాతావరణంలో యోగా చేయడం మంచి అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. జిల్లాలో నాలుగు చారిత్రక ప్రదేశాలలో యోగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని తల పెట్టామని ఇందులో భాగంగా ఇటీవల డచ్ బంగ్లాలో జరిగిన జిల్లా స్థాయి యోగా కార్యక్రమం విజయవంతమైంది. ఇప్పుడు శాలిహుండంలో రెండవ కార్యక్రమాన్ని అదే స్థాయిలో నిర్వహించాం. త్వరలో కళింగపట్నం లో కూడా ఇంతే వైభవంగా చేస్తాం. జూన్ 21న విశాఖలో జరగనున్న ప్రధాని మోదీ కార్యక్రమాన్ని మనం కూడా విజయవంతం చేయాలని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ "ప్రస్తుత కాలంలో యువత చెడు మార్గాలవైపు ఆకర్షితమవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో యోగా వారిని క్రమశిక్షణతో, ఆరోగ్యపరంగా మంచి మార్గంలో నడిపిస్తుంది. శాలిహుండం వంటి చారిత్రక ప్రదేశాల్లో ఇలాంటి ఆరోగ్యదాయక కార్యక్రమాలు జరగడం శుభపరిణామం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా.జగదీష్,డా.ఉత్తమ్ రాజ్ రాణా, వివిధ యోగా సంస్థలు ల గురువులు తంగి స్వాతి,కొంక్యాణ మురళీ,యోగా గురువు మురళి, గాయత్రి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సురేంద్ర ,కల్పన, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు స్వచ్ఛంద సంస్థలు ,యోగ శిక్షణ కేంద్రాల సభ్యులు,పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర-రణస్థలం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు అందరూ మండల కేంద్రంలో ఉన్న జామియా మసీదులో భక్తి శ్రద్ధలతో శనివారం ఈదుల్అదా ప్రార్ధనలు చేశారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం ప్రవక్త కుమారుడైన ఇస్మాయిల్‌ను బలివ్వడానికి స్మరిస్తూ త్యాగానికి ప్రతిరూపం అయిన బక్రీద్ పండగ పర్వదినం సర్వమానవాళి సమైఖ్యత ను చాటుతూ జరుపుకుంటారు. నమాజ్ అనంతరం హిందూ - ముస్లింలు అందరూ ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈపండుగ జామియా మస్జీద్ పెద్ద సలీమ్ భాయ్ ఆధ్వర్యంలో హజ్రత్ అబ్దుల్ అజీమ్ ప్రార్ధనలు జరిపారు. ముత్ వల్లి సర్దార్, అబ్దుల్ రెహమాన్, తాజ్, భాషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్సిపిసీఆర్ నోటిఫికేషన్‌లో విద్యార్హతలు సడలించండి

- ప్రభుత్వానికి చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం లేఖ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఈనెల 5న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపిసిఆర్) అధ్యక్ష, సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానించిందని, కానీ అందులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హత గా పేర్కొన్నారని, దీనిని సడలించి గత నోటిఫికేషన్ల మాదిరి పాత విద్యార్హతలతోనే నూతనంగా దరఖాస్తులు ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు వ్రాసినట్టు చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం అధ్యక్షురాలు గొండు ధనలక్ష్మి, ఫోరం న్యాయ సలహాదారు ఏ.ప్రవీణా త్రినాథ్ లు తెలిపారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి వ్రాసిన లేఖా వివరాలు వెల్లడించారు. సిపిసిఆర్ చట్టంలో గానీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లో గాని ఎక్కడా లేని విధంగా ఛైర్మెన్/సభ్యులు విద్యార్హతను పి.జి గా నిర్ణయించారని అన్నారు. అయితే ఈ కమీషన్ లో నియామకాలకు విద్యార్హతలు ప్రామాణికం కాదని, వివిధ రూపాల్లో 10 ఏళ్లుగా పిల్లలతో చేసిన సేవలకే తొలుత ప్రాధాన్యత అన్న విషయం పైన, గతంలో వివిధ కోర్టులు జారీచేసిన తీర్పులను పరిశీలించాలన్నారు. సిపిసిఆర్ చట్టాన్ని అనుసరించి, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లు గతంలో జారీ చేసిన నోటిఫికేషన్లను పూర్తి స్థాయిలో పరిశీలనలోకి తీసుకొని ఈవిద్యార్హతల్లో మార్పులు, చేర్పులు చేయాలని వారు ప్రభుత్వానికి లేఖలో పేర్కొన్నామన్నారు. తమ ఫోరం విజ్ఞాపనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి సత్వర చర్యలు చేపడుతుందన్న ఆశాభావంతో ఉన్నట్టు ధనలక్ష్మి, ప్రవీణ త్రినాథ్‌లు తెలిపారు.

అవార్డుకు ఎంపికైన శ్రీనారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర-రణస్థలం : మండలంలో కోస్టా గ్రామంలో ఉన్న శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్‌సీ - 2025 ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించి 591 మార్కులు సాధించిన ఎస్. రాజ్ కుమార్, 589 మార్కులు సాధించిన కె. కృష్ణలు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలనే సత్సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డుకు శ్రీనారాయణ స్కూల్ విద్యార్థులు రాజ్ కుమార్, కృష్ణలు ఎంపికయ్యారు. ఈ అవార్డ్ ద్వారా ప్రశంసాపత్రంతో పాటు రూ.20వేలు నగదు మరియు మెమెంటోను బహుమతిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తుంది. ఈ విద్యార్థులకు ఈనెల 9వ తేదీన జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చేతులమీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. అద్భుత ప్రతిభ చూపించిన పెసర పాలెం గ్రామానికి చెందిన ఎస్. రాజ్ కుమార్ తండ్రి ప్రైవేట్ పరిశ్రమలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నారు. చిల్లపేట రాజాం గ్రామానికి చెందిన కె. కృష్ణ తండ్రి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఈ ఇరువురి ప్రతిభ పట్ల పాఠశాల డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి, కరస్పాండెంట్ కెల్ల గోవింద, ప్రిన్సిపాల్ ఎస్.గౌరునాయుడు మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

అనుమతిలేని రవీంద్ర భారతి పాఠశాల మూసివేత!

- పాఠశాలకు అనుమతి లేదంటూ తెరమీదకు తీసుకువచ్చిన ఏబీవీపీ నాయకులు
- రవీంద్ర భారతి పాఠశాలను శాశ్వతంగా మూసివేసిన విద్యాశాఖ అధికారులు, ఏబీవీపీ నాయకులు.
- ఏ విద్యార్థికి అన్యాయం జరగకుండా చూసుకుంటాం.
- రవీంద్ర భారతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టీసీలు ఇస్తాం.

విశాలాంధ్ర-టెక్కలి : కొన్ని సంవత్సరాల నుండి అనుమతులు లేని రవీంద్ర భారతి పాఠశాలను శనివారం విద్యాశాఖ అధికారులు మరియు ఏబీవీపీ నాయకులు శాశ్వతంగా ఆ పాఠశాలను మూసివేశారు. వివరాల్లోకి వెళితే... టెక్కలి మండల కేంద్రంలోని గత మూడు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండా రవీంద్ర భారతి పాఠశాల కొనసాగుతుండేది. అయితే దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు కొన్ని ఆరోపణలు చేయడంతో ఈ విషయంపై ఏబీవీపీ నాయకులు యాజమాన్యానికి చాలాసార్లు ప్రశ్నించారు. యాజమాన్యం సరైన సమాధానం అందించకపోవడంతో ఏబీవీపీ నాయకులు మండల విద్యాశాఖ అధికారులకు ఆ పాఠశాలపై ఫిర్యాదు చేశారు. అలా కొన్ని సంవత్సరాలు నుండి ఆ పాఠశాల ప్రాంగణంలో పోరాటాలు చేస్తున్న సమయంలో యాజమాన్యం అసలు విషయాన్ని తెలుసుకొని ఏబీవీపీ నాయకులు బయట పెట్టారు. రవీంద్ర భారతి పాఠశాలకు గత మూడు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేవని, 10వ తరగతి పరీక్షలు కూడా విద్యార్థులకు పాతపట్నం బ్రాంచ్లో రాయించే వాళ్ళని, ప్రభుత్వ అనుమతిని కూడా పక్కన పెట్టి మూడు సంవత్సరాలుగా పునరుద్ధరణ (రెన్యువల్) చేయటం లేదని, అధిక ఫీజులతో విద్యార్థి తల్లిదండ్రులకు బలవంతం చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఏబీవీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో ఇటీవలే కొన్ని నెలలు క్రితం జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య మరియు మండల విద్యాశాఖ అధికారి తులసిరావు ఆ పాఠశాలను పరిశీలించారు. అధికారులు రవీంద్ర భారతి పాఠశాల పత్రాలను పరిశీలించి, ప్రభుత్వ అనుమతి సమయం ముగిసిందని, రెన్యువల్ ఎందుకు చేయించుకోలేదని యాజమాన్యం కి ప్రశ్నించారు. అయితే దానికి యాజమాన్యం కొంత సమయం కావాలని బదులు ఇచ్చారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి కొంత గడువు సమయాన్ని కేటాయించింది. ఆ సమయంలో ప్రభుత్వ అనుమతులు పొందకపోతే పాఠశాలను వెంటనే మూసి వేస్తామని హెచ్చరించారు. అయినా యాజమాన్యం విద్యాశాఖ అధికారులు మాటను లెక్కచేయకుండా తమ పాఠశాలను నడిపించుకునేవారు. అధికారులు మాటలు కూడా లెక్క చేయకపోవడంతో ఏబీవీపీ నాయకులు యాజమాన్యంపై మండిపడ్డారు. దీనిపై జనవరి నుండి పోరాటాలు చేస్తే నేటికీ ఆ పోరాటాలు ఫలించాలని ఏబీవీపీ నాయకులు అంటున్నారు.

మూసివేసిన రవీంద్ర భారతి పాఠశాల... విద్యాశాఖ అధికారులు మాటలు కూడా లెక్క చేయకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి శనివారం రవీంద్ర భారతి పాఠశాలపై నోటీసులు జారీ చేసింది. ఏ మేరకు మండల విద్యాశాఖ అధికారి తులసిరావు మరియు ఏబీవీపీ నాయకులు ఆధ్వర్యంలో నోటీసులను అంటించి, తాళాలకు ముద్రతో ఆ పాఠశాలను శాశ్వతంగా మూసివేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. త్వరలోనే ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీలు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఏఒక్క విద్యార్థులకు కూడా ఏబీవీపీ ఉన్నంతవరకు అన్యాయం జరగదని, విద్యార్థులకు ఎలాంటి కష్టాలు ఉన్నా ఏబీవీపీకి తెలియజేయాలని కోరారు. రాబోయే విద్యా సంవత్సరం కోసం విద్యార్థులకు గాని, తల్లిదండ్రులకు గాని ఒత్తిడి చేసిన, అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిన, అనుమతులు లేకపోయినా, అలాంటి పాఠశాలలపై కూడా తగు చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

ఎకువూరులో వైద్యశిబిరం

విశాలాంధ్ర-సోంపేట : మండలం ఉప్పలాం పంచాయతీ ఎకువూరు గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ డి.ఐ.జి గోపీనాథ్ జెట్టి, విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఎడిషనల్ ఎస్పీ జి.బి.ఆర్ మధుసూదన్ రావు ఆదేశాల మేరకు, బారువ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మెరైన్ సి.ఐ వి.రమేష్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.వాసుదేవరావు, డాక్టర్ ఈ.చైతన్య పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడమైనది. ఇందులో సుమారు 200 మందికి షుగర్, బిపి, ఈసీజీ, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి గైనిక్, ఆర్థో మరియు జనరల్ వ్యాధులపై చికిత్స అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేసి తీర ప్రాంతంలో పరిస్థితులకు అనుకూలమైన ఆరోగ్య సూచనలు సలహాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బడే తమ్మారావు, వాసుపల్లి కృష్ణారావు, బడే సూర్యనారాయణ, వడ్డీ వాసు, బడే ఈశ్వరరావు, కొండా ముకుందరావు, మైలపల్లి మాధవరావు, మాకుపల్లి పాపారావు, బడే జానకిరామ్, మెరైన్ ఎస్సైలు ఎస్ శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, ఏఎస్ఐ లు ఎ.మాధవరావు, పి.కోదండరావులు సిబ్బంది, బట్టిగల్లూరు పిహెచ్‌సి సిబ్బంది పాల్గొని సహకరించారు.

చెరువులను ఆర్డీఓ సాయి ప్రత్యూష పరిశీలన

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో శనివారం శ్రీకాకుళం ఆర్డీఓ, సాయి ప్రత్యూష చెరువులను పరిశీలించారు. స్థానిక రాతికర్ర చెరువు, జలగల చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలని గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఒక ప్రైవేటు వ్యక్తి కేసు వేయటంతో..చెరువులను పరిశీలించేందుకు ఆర్డీఓతో పాటు జిల్లా రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. సర్వే నెంబర్-187లో ఉన్న రాతికర్ర చెరువు విస్తీర్ణం 2.70ఎకరాలు ఉండగా, సర్వే నెంబర్-184/3లో ఉన్న జలగల చెరువు విస్తీర్ణం 9.68ఎకరాలు ఉంది. ఈ రెండు చెరువుల్లో గత కొన్ని సంవత్సరాల క్రితమే పేదలు ఆక్రమణ చేసుకున్నారు. అయితే ఈ చెరువులపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయటంతో జిల్లా కలెక్టర్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ బృందం చెరువుల్లో ఉన్న ఆక్రమణలు రికార్డు పరంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆర్డీఓ, సాయి ప్రత్యూష మాట్లాడుతూ రెండు చెరువుల్లో సుమారు 55 ఆక్రమణలు ఉన్నాయని గుర్తించామని, ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్స్, రికార్డ్స్ ఏ.డి, కె.రమేష్, డి.ఎల్.పి.ఓ, ఐ.వి.రమణ, తహశీల్దార్, టి.సత్యన్నారాయణ, మేజర్ పంచాయితీ ఈ.ఓ, పి.ద్రాక్షాయిణి, మండల సర్వేయర్, ఎన్.అప్పలస్వామి, ఆర్.ఐ, సాయిరాం, విఆర్వో, బి.శ్యామసుందర్, సహాయకులు, రవి పాల్గొన్నారు.

వైభవంగా శ్యామలమ్మ ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-కవిటి : కవిటి మండలం లండారిపుట్టుగ పంచాయతీ పొందూరుపుట్టుగ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్యామలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామస్తులు శుక్ర, శని, ఆదివారాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో విశేష పూజలు నిర్వహిస్తూ శనివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఎంతో వైభవంగా చేపడుతున్నారు. పలువురు అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిష్ఠోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో చేపడుతున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు వేలాదిగా హాజరై ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈకార్యక్రమానికి హాజరవుతున్నారు. ఆదివారం ఆలయ ఆవరణలో అన్నసమారాధన భారీ ఎత్తున నిర్వహించనున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-రణస్థలం: రణస్థలం 16వ జాతీయ రహదారిపై శనివారం సూర్య స్కూల్ జంక్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి ఒక మహిళ మృతి చెందారు. ద్విచక్ర వాహనపై సమీపంలోని బందువుల శుభకార్యానికి వెళ్ళి మరల తమ ఊరికి వెళుతున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒక్క సారిగా లారీని ఢీకొనడంతో కోరాడ సాయమ్మ(36) అనే మహిళ తలపై నుండి లారీ వెల్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందినది. జే ఆర్ పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నిర్లక్ష్యం వలనే తరచూ రోడ్డు ప్రమాదాలు రణస్థలం జాతీయ రహదారిపై జరుగుతున్నాయని, ఇటువంటి రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు వీధిని పడ్డాయని, ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్న పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలేదని స్థానిక ప్రజలు పోలీసులపై విమర్శలు గుప్పిస్తున్నారు.

విద్యుత్ స్థంబంపై పడిన మర్రిచెట్టు

తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: తోటపాలెం జంక్షన్ నుంచి కొత్తపేట గ్రామానికి వెళ్లే రోడ్డులో సైలాడపేట వద్ద శనివారం ఉదయం మర్రి చెట్టు సగభాగం వరకు నేలకొరిగి విద్యుత్ స్థంబంపై పడింది. దీంతో విద్యుత్ స్థంబానికి ఉన్న వైర్లు తెగబడ్డాయి. ఈ సంఘటనతో గ్రామప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు. ఎలాంటి గాలి, వానలేని సమయంలో సుమారు ఐదు దశాబ్దాల క్రితం నాటి మర్రిచెట్టు ఒక్కసారిగా నేలకొరగడంతోనే అంతా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

షైనింగ్ స్టార్ అవార్డులకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: మండలంలో ఆరుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు పొందేందుకు ఎంపిక య్యారు. బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెంది పట్నాన శ్రీమృదుల ఎంపికయ్యారు. దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చక్క సమజ్ఞ, సంతబొమ్మాళి ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన కొన్న వసంత, ఉంకిలి షణ్ముఖరావు, వల్లేవలస పాఠశాలకు చెందిన దాసరి సౌమ్యశ్రీ, ఎం.జె.పి పాఠశాలకు చెందిన విశాల సాహూ ఎంపికయ్యారు. జూన్ 9వ శ్రీకాకుళంలో మంత్రులు చేతుల మీదుగా 20 వేల రూపాయల నగదు పురస్కారము, ప్రశంసాపత్రము, జ్ఞాపికలను అందజేస్తారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

వ్యాన్ బోల్తా... తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-జలుమూరు : సారవకోట మండలం అలుదు పంచాయతీ మాకివలస ప్రధాన రహదారిపై శనివారం శ్రీకాకుళం నుండి పర్లాకిమిడి వెళ్తున్న లగేజ్ వ్యాన్ బోల్తా పడింది. ఎదురుగా వాహనాలు రానందున భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. వ్యాన్ సిబ్బందికి ఎటువంటి గాయాలు తగలకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు ఎటువంటి కేసు నమోదు కాలేదు.

ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర సంతబొమ్మాళి/కోటబొమ్మాళి : భక్తి త్యాగం కరుణకు బక్రీద్ పండుగ ప్రతిరూపమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని, త్యాగ గుణాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవుడిపై విశ్వాసాన్ని ఉంచి సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండగ మానవాళికి ఇస్తోందని అన్నారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండగ తెలుపుతుందని పేర్కొన్నారు.'ఈద్ ముబారక్' త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీపెంట పోలమ్మకు కుంకుమ పూజలు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పదో వార్డు పొందర వీధిలో శ్రీపెంట పోలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. రెండవ రోజు శనివారం ఉదయం 9 గంటలకు అమ్మ వారికి అలంకరణచేసి ప్రత్యేక పూజలు,అభిషేకాలు అనంతరం అన్ని రకాల, పువ్వులతో పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. అన్ని వీధుల్లో పగటి వేషాలు, స్టేజి వేషాలతో సందడి చేశారు. పులి, కాళిక దేవి వేషాలు, ధూమ్ దడకతో వీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెంట సంజీత్, విజయ్, ఉమాకాంత్, శానుముఖరావు, నాగరాజు, శివ, భగీరధి, అనిల్, కృష్ణ, రాజేంద్ర, గిరి, రాము, సతీష్, నవీన్, అజయ్, సాయి, విశ్వనాధామ్ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ పాలకుల కన్నా విదేశీ పాలకులే నయం

- నంబాల కేశవరావు మృతదేహం అప్పగించకపోవడం అమానవీయం

- సంతాప సభ లో ఐజేయు నాయకులు నల్లి ధర్మారావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: 1924 లో అల్లూరి సీతారామరాజు ను రంప అడవుల్లో బ్రిటిష్ వాళ్ళు కాల్చి చంపిన సందర్భంలో కూడా బ్రిటిష్ పాలకులు అల్లూరి చితా భస్మాన్ని నదిలో కలిపింది కానీ సనాతన ధర్మాన్ని కాపాడుతున్నామంటున్న మన పాలకులు మాత్రం ఎన్కౌంటర్లో మృతి చెందిన నంబాల కేశవరావు చితాభస్మాన్ని కూడా కుటుంబ సభ్యులకి ఇవ్వకుండా చేసిన పరిస్థితి చూస్తుంటే స్వదేశీ పాలకుల కంటే విదేశీ పాలకులే నైయమనేలా అనిపిస్తుందని ఐజేయు నాయకులు నల్లి ధర్మారావు అన్నారు. గుండెకోట ఎన్కౌంటర్లో అమరుడైన మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి కా.నంబాల కేశవరావు సంతాపసభ శనివారం స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ (సిపిఐ జిల్లా ఆఫీస్) లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన వివిధ వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు ముందు కేశవరావు చిత్ర పటానికి అమర వీరుల బంధు మిత్రసంఘం నాయకులు జోగి కోదండం పూల మాల వేసి, సభ మౌనం పాటించింది. ఈ సందర్భంగా నల్లి ధర్మారావు మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ తర్వాత దానికి కారణమైన దయ్యర్ ని లండన్ వెళ్లి చంపిన ఉద్ధం సింగ్ చితాభస్మాన్ని మనదేశంలోనే ఆయన కుటుంబ సభ్యులకు అప్పటి బ్రిటిష్ పాలకులు ఇచ్చారన్నారు. జిలియన్ వాలాబాగ్ ప్రాంతంలో ఉద్ధం సింగ్ చితాభష్మం ఉంటుందన్నారు. 1931 లో సర్దార్ భగత్ సింగ్ గురుదేవ్ ను ఉరి తీసిన తర్వాత వారి మృత దేహాలు కూడా సగం కాల్చి నదిలో వదిలారు. హిందూ మతం గురించి తెలియని బ్రిటీష్ పాలకులు భారతీయుల మనోభావాలను అర్థం చేసుకొని మృతుల చితాభస్మాన్ని అందించారని మరి సనాతన ధర్మాన్ని కాపాడుతామంటున్న దేశ పాలకులు నంబాల కేశవరావు విషయంలో ప్రవర్తించిన తీరు అమానవీయమని అన్నారు. నమ్మిన సిద్ధాంతాన్ని నమ్ముకుని జీవితాంతం అడవి బాట పట్టిన ఉద్యమకారుడు నంబాల కేశవరావు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన తీరు బాధాకరమన్నారు. పార్థివ దేహాన్ని ఇవ్వలేదు కదా, చివరకు చితాభస్మాన్ని కూడా ఇవ్వకుండా చేశారంటే పాలకులు భయపడ్డారని అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ కా.నంబాల కేశవరావును మోడీ ఫాసిస్టు ప్రభుత్వం హత్య చేయడమే కాక మృత దేహాన్ని గానీ, అస్తికలు, చితాభస్మం గానీ కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం మోడీ ప్రభుత్వ అభద్రతనూ, భయభీతుల్ని వెల్లడి చేస్తోందన్నారు. తాను హిందూ మత పక్షపాతిగా చెప్పుకునే మోడీ సర్కార్ హిందూ ధర్మం ప్రకారం కర్మకాండ చేసుకునే వీలు కూడా ఆ కుటుంబానికి లేకుండా చేయడం హిందూ మతం పట్ల వాళ్ళ కపట ప్రేమను వెల్లడిస్తోందన్నారు. కేశవరావు, సుధాకర్ వంటి విప్లవ యోధుల్ని భౌతికంగా చంపిన మోడీ సర్కార్ విప్లవ రాజకీయ శక్తుల్ని నిర్మూలించినట్లు మురిసిపోవడం భ్రమగా మిగలక తప్పదన్నారు. మృతదేహం గానీ, బూడిద గానీ లేకుండా కేవలం కేశవరావు ఫోటో పెట్టుకొని పెద్దకర్మ జరిపే అవకాశం కూడా లేకుండా చేసిన మోడీ, బాబు సర్కార్ల చర్య సమాజాన్ని చలింపజేసిందన్నారు. ఈ ప్రభుత్వాల లక్ష్యం మన దేశ సంపదను సామ్రాజ్యవాదులు, కార్పొరేట్ కంపెనీలకు, బహుళజాతి సంస్థలకు అప్పగించడమన్నారు. ఈ దేశం సంపదలను కాపాడు కొనుటకు కమ్యూనిస్టు విప్లవకార్లు పోరాడుతున్నారని వారిని తుదిముట్టించే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ హత్యకాండకు దిగిందని అన్నారు. అనచివేతతో కమ్యూనిజాన్ని ఆపడం సాధ్యం కాదన్నారు. కేశవరావు, సుధాకర్ వంటి విప్లవకార్ల అమర స్మృతిలో కొత్త విప్లవ శక్తుల జననం రేపటి నిజమని అన్నారు. మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విదానాల్ని, కార్పొరేట్లని ప్రతిఘటించడానికి వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజలు సంఘటిత పడతారని అన్నారు. ఈ సభలో సిపిఐ నాయకులు టి. తిరుపతిరావు, సిపిఐ (యం) నాయకులు కె.మోహనరావు, సిపిఐ (యంయల్) నాయకురాలు కా.తాండ్ర అరుణ, సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు లు మాట్లాడుతూ తాము వేర్వేరు రాజకీయ పార్టీలకి చెందినా మోడీ సర్కార్ హత్యకాండకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడతామనన్నారు. అమరవీరుల బంధు మిత్రుల సంఘం రాష్ట్ర నాయుకులు జోగి కోదండం, సి యల్ సి జిల్లా అధ్యక్షులు పత్రి దానేసు, దాసరి శ్రీరాములు తదితరులు మాట్లాడారు. మొదట ప్రజా కళాకారులు, అరుణోదయ కళాకార్లు పాడిన పాటలు రక్తి కట్టించాయి.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఆమదాలవలసలో

O.S. No39/2024. IA. 164 / 2024

Between :

లఖినేని నారాయణరావు .... వాది

And

కొండాబత్తుల మాధవి మరియు వగైరాలు. ....ప్రతివాదులు

TO

D4

కొండాబత్తుల సావిత్రమ్మ
W/O. లేటు క్రిష్ణమూర్తి
శ్రీ పైడితల్లి అమ్మవారి గుడి దగ్గర,
అమ్మవారి కాలనీ, బొబ్బిలి రోడ్,
రాజాం, విజయనగరం (జిల్లా).

ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది ఏమనగా పై నెంబరులో గల దావా పైన తెలుపబడిన ప్రతివాదులపై సొమ్ము రాబట్టు నిమిత్తం వేసియున్నారు. సదరు యొక్క దావా మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 23-06-2025న ఉదయం గం. 10.30 ని॥లకు వాయిదా అయివున్నది. కావున మీరు పై కోర్టువారి ఎదుట వాయిదా తేదీన స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా డిక్రీ చేయబడును.

ఇట్లు
తమ్మినేని అన్నంనాయుడు
నోటరీ మరియు న్యాయవాది
ఆమదాలవలస
ఫోన్ నెం.9948045727

Date :08-06-2025

జూన్ 7 నుంచి 10 వరకు ఏపీ సేవల పోర్టల్ లో సేవలు బంద్ : ఎంపీడీవో ఫణీంద్ర కుమార్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/కోటబొమ్మాళి: జూన్ 7 నుంచి 10వ తేదీ వరకు ఏపీ సేవలో ప్రజలకు సంబంధించి పలు సర్వీసులు అంతరాయం కలుగుతుందని, కోటబొమ్మాళి మండలం ఎంపీడీవో ఫణీంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్ ఆఫీస్ అజూర్ క్లౌడ్ నుంచి ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ కి తరలింపు (మైగ్రేషన్) కు సంబంధించి చర్యలు ప్రభుత్వం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆదాయ, కులము, రేషన్ /రైస్ కార్డు, ఇల్లు స్థలం పట్టాలు, వృద్ధాప్యధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రాలు, రెవెన్యూ వాటర్ టాక్స్, పట్టణ పరిపాలన సంబంధిత సేవలు, మత్స్య సేవలు అందుబాటులో ఉండవని ఆయన తెలిపారు. మిగతా సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు అసౌకర్యాన్ని గమనించి, సహకరించవలసిందిగా ఆయన కోరారు.

పలాస వ్యాపారాలతో అల్లుడుకు సంబంధమేమిటి..?

అల్లుడు టాక్స్ నిరూపిస్తే దేనికైనా సిద్ధం..!

ఎపిటిపిసి చైర్మన్ వజ్జి బాబూరావు

విశాలాంధ్ర-పలాస: మాజీ మంత్రి డా.అప్పలరాజుకు మతిభ్రమించి ప్రతీసారి అల్లుడు ట్యాక్స్ అనే పాట పాడుతున్నారని అల్లుడు ట్యాక్స్ వసూలు చేసినట్లు ఎక్కడైనా నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని, పలాస వ్యాపారాలతో అల్లుడుకు సంబంధమేమిటని ఎపిటిపిసి చెర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇసుక, మట్టి, కంకర, మద్యం దందాలను నిరూపించగలవా అని ప్రశ్నించారు. మద్యం క్వార్టర్ సీసాపై మద్యం వ్యాపారులు పది రూపాయలు అధనపు వసూళ్లు చేస్తున్నారని అంటున్నారని మీరు, మేము రెండు బృందాలుగా ఎక్కడైనా పరిశీలిద్దామని అలా జరుగుతుంటే వారిపై చర్యలు తీసుకుందామన్నారు. ఏ వ్యాపారంలోనయినా తప్పు జరిగితే సంబంధిత శాఖ చర్యలు తీసుకుంటుందని, చెప్పడానికి మీరు ఎవరని ప్రశ్నించారు. తప్పు జరిగితే పట్టుకొని కేసులు పెట్టుంచుకో.. అని సవాల్ విసిరారు. ఇన్ కంట్యాక్స్ చెల్లించిన వైద్యుడవు పేదలకు అందాల్సిన రేషన్ తెల్లకార్డు ద్వారా రేషన్ సరుకులు తీసుకొన్న దొంగవు నీవు అందరికి నీతులు చెబుతావా అని ప్రశ్నించారు. పలాసలో డంప్ చేసిన ఇసుక, కంకర అంతా అమ్ముకొని బోడికొండలను చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు నీకు, నీ భార్యతో పాటు ఆ నలుగురుకు పలాస ప్రజలు టాక్స్ కట్టారన్నారు. ప్రతీ సారి అల్లుడు ట్యాక్స్ అంటే మేము కూడా నీ భార్య ట్యాక్స్ అని అనగలమన్నారు. పలాస ఎమ్మెల్యే భర్త వెంకన్న చౌదరికి ఉన్న వ్యాపారాలు చూసుకొవడానికే సమయం సరిపోదనే సంగతి నీకు తెలుసా అని అన్నారు. గౌతు కుటుంభానికి పలాసలో కొత్తగా కట్టిన ఇళ్లు తప్ప మరొక ఆస్తి లేదన్నారు. అప్పలరాజు తెల్లకార్డు ద్వారానే రాజా లాడ్జీ కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. వెంకన్న చౌదరి గ్లోసంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడు తున్నారని, తప్పితే ఇటువంటి ట్యాక్స్ లు తీసుకోవడం తెలియదన్నారు. అప్పలరాజు పాలనలో ఎంబజి లేఅవుట్ లో ఎకరాలు ఆస్తి కొట్టేయడం, వ్యాపారులు వద్ద ట్యాక్స్ లు వసూలు చేయడం నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. 2019లో అల్లుడు ట్యాక్స్ పాట పాడి సక్సెస్ అయ్యాయని 2025లో కూడా అదే పాట పాడి సక్సెస్ కావాలని

చూస్తున్నావని గతంలో కంటే మరింత పరాభవం హెచ్చరించారు. నీ పాలనలో సాగునీరు, తాగునీరు అందివ్వలేక పోయావని, ఒక ఆడపిల్ల ఎమ్మెల్యే అయిన తరువాత పలాస ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించి కోట్లదిరూపాయలతో అభివద్ధి పనులు చేపడుతుంటే ఓర్వలేక పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. వ్యాపారులు తప్పు చేసి వారిపై కేసులు కట్టించి శిక్షించు అంతేకాని విసి, గౌతు కుటుంబంపై నిందలు వేస్తే దానికి తాము ధీటుగా సమాదానం చెప్పడమే కాకుండా అప్పలరాజుపై పరువు నష్టం దావా కూడా వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు యాదవ్, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, గాలి క్రిష్ణారావు, చిన్ని, సవర రాంబాబు, యవ్వారి మోహనరావు, పైల చక్రధర్, గురిటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో 1380 క్వింటల వరి విత్తనాలు

మండల వ్యవసాయ శాఖ అధికారి అప్పారావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మండలంలోని వివిధ రైతుసేవాకేంద్రాల పరిధిలోని రైతులకు, రాయితీపై పంపిణీ చేయుటకు గాను 1380 క్వింటాళ్ల వివిధ రకాల వరివిత్తనాలు సిద్ధంగా ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి రాళ్లపాటి అప్పారావు తెలిపారు. ఇప్పటికే ఆయా రైతుసేవా కేంద్రాల్లో విత్తనాలు నిలువలు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం BPT5204, MTU7029, RGL2537, MTU1224, MTU1121, MTU1061, MTU1318 రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు, ఈ నెల 9వతేది నుండి వరి విత్తనాలు పంపిణీ చేయనున్నామని, రాయితీ విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకాలతో ఆయా పంచాయితీలలో గల రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

నరసన్న చెరువులో ఆక్రమణలు చేస్తున్న రిటైర్డ్ ఆర్మీ అధికారి

అడ్డుకున్న సిఐటియు ప్రతినిధులు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువులో శనివారం రిటైర్డ్ ఆర్మీ అధికారి ఆక్రమణలకు పాల్పడ్డాడు. స్థానిక శ్రీరాంనగర్-2వ వీధి పరిధిలో ఉన్న చెరువు గర్భంలో జెసిబితో ఆక్రమణలు చేస్తుండగా, నరసన్నపేట సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్.సురేష్‌బాబు తన బృందంతో పనులు అడ్డుకున్నారు. గతంలో ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు నరసన్న చెరువులో కొంత స్థలాన్ని మంజూరు చేయాలని ధరఖాస్తు చేసుకొగా, ప్రభుత్వం ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. దీనితో నేడు చెరువులో జెసిబితో ప్రభుత్వ స్థలాన్ని చదును చేసేందుకు ప్రయత్నించారు. ఈ విషయమై సిఐటియు ప్రధాన కార్యదర్శి, సురేష్‌బాబు స్థానిక తహశీల్దార్, టి.సత్యన్నారాయణకు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సమాచారం అందచేశారు.

పార్టీ లో చేర్చేముందు అధిష్ఠానం అనుమతి తప్పని సరి..

పార్టీ నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ

విశాలాంధ్ర-కొత్తూరు: ఇతర పార్టీ నాయకులు టీడీపీలోకి జాయిన్ చేసుకునే ముందు తప్పనిసరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి.. సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ క్యాడర్ కు ఆదేశించారు ఇందుకు సంబంధించి టీడీపీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం జరియింది. అలా టీడీపీ లో చేరుతమని భావించే ఇతర పార్టీల నాయకులు వివరాలను టీడీపీ కేంద్ర కార్యాలయం కు పంపాలి అని ఆ లేఖ లో తెలిపారు పార్టీ ఆదేశానుసారం ఇతర పార్టీల నాయకులను జాయిన్ చేసుకోవాలి- అని టీడీపీ ముఖ్య భాద్యుల కు లేఖ లో కోరింది టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేరిట లేఖ జారీ అయింది.

వైసిపి జిల్లా యువజన కార్యదర్శిగా సార రవి కుమార్ యాదవ్

విశాలాంధ్ర-మందస: వైసీపీ జిల్లా యువజన కార్యదర్శిగా మందస మండలం బాహడపల్లి గ్రామానికి చెందిన సార రవికుమార్ యాదవ్ ను నియమించినట్లు వైసిపి అధిష్టానం ప్రకటించింది. పలాస నియోజక వర్గంలో వైసిపి బలోపేతానికి గడచిన ఎన్నికల్లో సార రవికుమార్ యాదవ్ క్షేత్రస్థాయిలో పార్టీకి సేవలు అందించారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు సన్నిహితంగా ఉంటూ.. రాజకీయ ప్రత్యర్థులతో సైద్ధాంతిక పోరాటాలు చేస్తూ.. గ్రామీణ ప్రాంతంలో వైసీపీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తూ ముందుకు సాగుతున్న రవికుమార్ యాదవ్ సేవలను గుర్తించి సంస్థ గతంగా జిల్లా యువజన కార్యదర్శి పదవిని అధిష్టానం ఇవ్వడం పట్ల మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, మండల శాఖ అధ్యక్షులు దల్లి జానకి రెడ్డి, వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు అగ్గున సూర్యారావు, వైసిపి సీనియర్ నేత, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సొర దిల్లేశ్వరరావు, డాక్టర్ వైయస్సార్ ఉద్యాన వర్సిటీ పాలకమండలి మాజీ సభ్యులు బత్తిని లక్ష్మణ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా జిల్లా యువజన కార్యదర్శిగా నియమింపబడ్డ సార రవికుమార్ మాట్లాడుతూ.. తన సేవలను వైయస్సార్సీపి అధిష్టానం గుర్తించి పార్టీ పదవి ఇచ్చినందుకు వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తోపాటు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తనకి ఇచ్చిన ఈ పదవితో పలాస నియోజకవర్గం లో వైయస్సార్సీపి మరింత బలోపేతానికి కృషి చేస్తానని రవికుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: చిన్ననాటి స్నేహితులు 1984-85 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న వారు. హైస్కూల్ విద్య పూర్తి అయిన తరువాత ఎవరి బాటలో వారు పయణించి అనుకున్న లక్ష్యాలను చేరుకుంటున్నారు. వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40 ఏళ్ల క్రితం చదువుకున్న స్నేహితులందరి ప్రస్తుత చిరునామాలు కనుక్కొని నాలుగు నెలలుగా ఎంతో వ్యయప్రయాసాలతో కృషి చేసి ఒకే వేదికపై కలుసుకునేలా చేసింది జయలక్ష్మీ. మిత్రులందరు అక్కుపల్లి సముద్రతీరం వద్ద ఆత్మీయ కళయిక అయ్యారు. 40 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనలను గుర్తు చేసుకొని ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా మిత్రుడు కొంచాడ మన్మధరావు తల్లి కొంచాడ సరోజీకు ప్రవాసాంధ్రుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గుంటు వేణుగోపాల్, మిత్రులందరు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిన్నాసి జోగారావు, మాకుపెల్లి తులసిదాసు, పాల్గొన్నారు. భవిష్యత్‌లో అందరు కలిసేందుకు కృషి చేస్తామని తోటి మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిన బూనారు.

ఎయిర్ పోర్ట్ పేరుతో ఉద్దానం ప్రజల ఉసురు తీయొద్దు..

విశాలాంధ్ర-మందస: ఉద్దానంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజల ఉసురు తీయొద్దని ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసుదేవ్ అన్నారు. శనివారం ఆయన పోరాట కమిటీ సభ్యులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు శిరీష పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలో సుడిగాలి పర్యటన చేసి గంగువాడ గ్రామంలో మొక్కల నాటి పర్యావరణానికి పచ్చదనమే పరిరక్షణ అని అన్నారని దీనికి కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులుగా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, కానీ విధ్వంసకరమైన కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో లక్షలాది వృక్షాలను ఎలా తొలగిస్తారని, ఇది పర్యావరణ విధ్వంసం కాదా అని ప్రశ్నించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ నాడు లక్షలాది వృక్షాలు నాటమని ఎమ్మెల్యే గౌతు శిరీషపిలుపునిచ్చారని ప్రభుత్వం కూడా వృక్షాలు పెంచమని పిలుపు నిచ్చిందని ఇది సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష కు ఒక ప్రశ్న వేస్తున్నామని పచ్చని తివాచీ పరిచినట్లుగా ఎటువైపు చూసినా జీడి కొబ్బరి ములగ మామిడి పనస అరటి తోటలతో ఆహ్లాదకరంగా ఉన్న పచ్చని ఉద్దానం ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ తీసుకువచ్చి 1400 ఎకరాలు భూమిని తీసుకుంటే ఆ పరిసర ప్రాంతం బీడు భూములుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దాన ప్రాంత వాతావరణం ఎక్కడ లేదని అడుగు అడుగున వృక్షాలతో నిండి ఈ ప్రాంత ప్రజలకు కావలసినంత ఆక్సిజన్ అందిస్తూ పచ్చదనం పర్యావరణానికి కాపాడుతున్నదని అన్నారు. ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ నిర్మించడం సబబు కాదని లక్షలాది వృక్షాలను తొలగించాల్సి వస్తుందని అన్నారు. ఈ వృక్షాలలో కూడా వాణిజ్య పంటలు పండుతాయని ఈ పంటల పైన రైతాంగం ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. జీడీ కొబ్బరి ములగ మామిడి ఉద్దానం పంటలకు వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే దిశగాఆలోచించాల్సిందిగా కోరుతున్నామన్నారు . పర్యావరణాన్ని కాపాడాలంటే ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ వద్దని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పోరాట కమిటీ సభ్యులు కార్యదర్శి జోగి అప్పారావు, ఉపాధ్యక్షులు లండ రామస్వామి పెద్దలు పొట్టి ఎర్రయ్య, రాంపురం పంచాయతీ సర్పంచ్ పొట్టి ధర్మారావు, లోకనాథం, పరశురాం, చలపతి, మర్ల సంతోష్, దున్న హరికృష్ణ, గుంటూ రామస్వామి,జోగి రాజు,డా.వై.యస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, రామకృష్ణ, యోగేష్, రైతులు పాల్గొన్నారు.

గ్రామ దేవత ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ ప్రజల ఇలవేల్పు శ్రీ పెంట పోలమ్మ తల్లి జాతర సందర్భంగా పెంట వీధి, పొందర వీధి అమ్మ వారి మహోత్సవ సంబరాలు జరిగే ప్రాంతాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. శనివారం ఆయన ఆయా ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి, నిశితంగా పరిశీలించారు. పారిశుద్ధ్యం,నీటి సరఫరా, విద్యుత్ తదితర ఏర్పాట్లను ఆయా విభాగాలతో సమీక్షించారు. ఏర్పాట్ల విషయమై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం తరపున చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన పారిశుద్ధ్యం అందించాలని ఆదేశించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మరియు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆదేశాలతో రేపటి నుండి పెంట వీధి సచివాలయంలో కంట్రోల్ రూమ్ మరియు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని చెప్పారు. ఆధ్యాత్మిక శోభతో, ప్రశాంతమైన వాతావరణంలో ఈ జాతరను ప్రజలందరూ దిగ్విజయంగా జరుపుకోవాలని, శ్రీ పెంట పోలమ్మ తల్లి ఆశీస్సులు పలాస కాశీబుగ్గ పురజనులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

పచ్చిరొట్ట, జీలుగుతో నేల సారాన్ని పెంచండి

విశాలాంధ్ర-సోంపేట : ఖరీఫ్‌లో నేల సారాన్ని పెంచేందుకు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేందుకు పచ్చిరొట్ట, జీలుగు పొలంలో పెంచాలని మండల వ్యవసాధికారి బొర్ర నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. పంటకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాష్ పచ్చిరొట్ట ద్వారా లభిస్తాయని పేర్కొన్నారు. పచ్చిరొట్ట, జీలుగు ఉపయోగించడం ద్వారా రసాయనిక ఎరువులు తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతిరైతు పచ్చిరొట్ట, జీలుగు, జనుము, మొదలైన వాటిని పొలాల్లో ఉపయోగించి భూమి సారాన్ని పెంచాలని కోరారు.

కూటమి ప్రభుత్వం హయాంలోనే మహిళలు అభివృద్ధి

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/కోటబొమ్మాళి: కూటమి ప్రభుత్వం హయాంలోనే మహిళలు అభివృద్ధి జరుగుతుందని కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కోటబొమ్మాళి లో ఉన్న శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో ఉచిత మహిళలకు పుట్టి శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం బీసీ కార్పొరేషన్ నుంచి అర్హత పొందిన వారికి రుణాలు అందించడం జరుగుతుందన్నారు శ్రీకాకుళం నియోజకవర్గం ఎమ్మెల్యే గొండు శంకర్ . కోటబొమ్మాళి మండలము మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు. హరివర ప్రసాదరావు, రాష్ట్ర కళింగ వైశ్య అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, మండల తెలుగుదేశం పార్టీ పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టౌన్ ప్రెసిడెంట్ కోరాడ గోవింద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్రీ అప్పారావు, టిడిపి నాయకులు చిన్న గోవింద్, తంగుడు. కృష్ణ స్వామి, పొలిటికల్ పిఏ లాడి. శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నౌగాపు నాగరాజు, మాజీ సర్పంచ్ లు దేవాది సింహాద్రిమ్మ, పూజారి శైలజ, బోయిన సత్య శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోరాడ ప్రతాప్, ఎస్. గణపతి, సాయి మందిరం ప్రతినిధులు అనాధ గుప్త, నీలకంఠేశ్వరరావు, నాగేశ్వరరావు, లాడి. వెంకటేశ్వరరావు, అలాగే పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హయాంలో మహిళలకు సంక్షేమ పథకాలు

మండల టిడిపి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: కూటమి ప్రభుత్వం హయాంలో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. వెనుకబడిన తరగతుల సంస్థ ఆధ్వర్యంలో శనివారం సంతబమ్మాళి చేనేత కార్మికుల బిల్డింగ్లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని అధ్యక్షుడు జీరు భీమారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు ఆదేశాల మేరకు కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగిందని అన్నారు. మండలంలో ఎంపిక కాబడ్డ మహిళలు శిక్షణ అంశాలను అవగాహన చేసుకుని స్వయం ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ కార్పొరేషన్ ఇంచార్జ్ మెట్ట చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, సూరాడ ధనరాజు, పుక్కల్ల శ్రీనివాసరావు, ఎన్ని గౌరు నాయుడు, షవ్వాన ప్రసాదరావు, కూచెట్టి భాను ప్రకాష్, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు తోపాటు మండలంలో కల తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఐ ఎగ్జామ్ ఆర్గ్ అనే న్యూ వెబ్ అప్లికేషన్

రూపొందించిన కొత్తూరు యువకుడు గండెం అశోక్

విశాలాంధ్ర-కొత్తూరు: ఐ ఎగ్జామ్ ఆర్గ్ అనే న్యూ వెబ్ అప్లికేషన్ నీ . కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం ఆవిష్కరించారు శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం బమ్మిడి గ్రామానికి చెందిన గండెం అశోక్ ఇటీవల ఐ ఎగ్జామ్ ఆర్గ్ అనే న్యూ వెబ్ అప్లికేషన్ రూపొందించారు. వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ప్రోత్సాహంతో గండెం అశోక్ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. ద్వారా ఆవిష్కరణ చేశారు. ఈ అప్లికేషన్ నిరుద్యోగ యువత కోసం కంపెనీలకి అనుసంధానంగా రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండెంఅశోక్ మాట్లాడుతూ కంపెనీలు ఎగ్జామ్ నిర్వహించకుండా ఈ అప్లికేషన్ ద్వారా ఎగ్జామ్ నిర్వహించి డైరెక్టుగా కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తుందనీ కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరించారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ అప్లికేషన్ నిరుద్యోగ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇటువంటి అప్లికేషన్ రూపొందించిన వారు మన జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు ఈ యాప్ నీ రూపొందించడంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన అశోక్ కు సహకరించిన అతని స్నేహితులు రాజారెడ్డి, కోటి, హర్ష మొదలగు వారినీ ఆయన అభినందించారు.

ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

ఆమదాలవలస ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఇటీవల ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదికతో జరిగిన చర్చల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రభుత్వం అంగీకరించినప్పటికీ ప్రభుత్వం తన పద్ధతిలో మరల ఇప్పుడు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక అంటుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేకపోవడం చాలా హేయం మైన చర్య గా వారు భావిస్తున్నారు. ఉపాధ్యాయ వర్గాలకు ఆర్థిక పరమైన అంశాలలో ప్రభుత్వం ఎటువంటి మేలు ఇప్పటికీ చెయ్యనప్పటికీ ప్రభుత్వ చర్యలు ఉపాధ్యా య లోకానికి తీరని నష్టాన్ని చేకూర్చేవిగా ఉన్నాయి. ఈ బదిలీలు ఆర్థికేతర అంశాలకు చెందినవి అదే విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ కూడా ప్రభుత్వం నిర్వహించలేనటువంటి నిస్సాహయస్థితిలో ఉండ డం, వారికి సరైన సౌకర్యాలు లేని కారణం చేత మ్యా న్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించలేమని చెప్పడం ప్రభు త్వం యొక్క చేతకానితనానికి ఇది ఒక నిదర్శనం అని విమర్శించారు. అందులో భాగంగా ఈరోజు ఉమ్మడి వేదిక తరపున ఆముదాలవలస ఎంఆర్సి కార్యాలయం వద్ద అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించకుంటే ఉద్యమాన్ని ఇంకా తీవ్ర తరం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఆదివారం డిఈఓ ఆఫీస్ దగ్గర నిర్వహించే ముట్టడి కార్యక్రమా నికి ఉవ్వెత్తున ఉపాధ్యాయ లోకం హాజరై ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఉమ్మడి వేదిక తరపున ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల అధ్య క్షులు ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం

విశాలాంధ్ర-కొత్తూరు: కొత్తూరు మండలం మెట్టూరు బిట్ -2 నందు శ్రీశ్రీశ్రీ ఉమా కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం కొరకు కొత్తూరు పిఏసిఎస్ మాజీ చైర్మన్, కొత్తూరు మండలం వైఎస్ఆర్సీపి నాయకులు చింతాడ సూర్యనారాయణ 50 వేలు విరాళంగా అందజేశారు. మరల రెండో విడతలో అన్న సంతర్పణ కార్యక్రమానికి 10ప్యాకెట్ల బియ్యము మరియు గుడి ముందు ఫ్లోరింగ్ వేయడానికి 50 బస్తాల సిమెంట్ తన వంతుగా ఇస్తానని ప్రకటించారు ఆలయ కమిటీ దాత చింతాడ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. .

ఆర్టీసీ బస్సుల సదుపాయం కల్పించండి

విశాలాంధ్ర-సోంపేట : కవిటి మండలంలో సుమారు 22 గ్రామాల ప్రజలకు ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని ఆయా గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలని మాజీ సీడాప్ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను శనివారం కోరారు. విశాఖపట్నంలో ఆయనతో కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం సంత నుంచి శిలగాం రోడ్డులో అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సదుపాయం లేదని పేర్కొన్నారు. ఈ గ్రామాలకు వెంటనే బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. దీనిపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంటనే తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

తెలుగు ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్‌తో తీవ్ర అన్యాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: తప్పనిసరి బదిలీలు మరియు రీ అప్పోర్షన్ కు గురి అయిన తెలుగు ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెబ్ కౌన్సెలింగ్‌లో తమ సీనియారిటీ ర్యాంకు తర్వాత పెట్టిన పాఠశాలలకు బదిలీ అయిన ట్లు ఆర్డర్లు రావడంతో షాక్ తిన్నారు. వాస్తవానికి వెబ్ కౌన్సెలింగ్ లో తమ సీనియారిటీ నెంబర్ కు ముందు ఉన్న పాఠశాలలకు మాత్రమే బదిలీ కావాల్సి ఉంది. అయితే తెలుగు సబ్జెక్ట్ కు సంబంధించి సర్ ప్లస్ పో స్టులు ఎక్కువగా ఉండ డంతో క్లియర్ వేకెన్సీలతో పాటు క్లస్టర్ పరిధిలో కూడా కొన్ని పోస్టులు ఖాళీగా చూపించారు. దీంతో సీనియర్ ఉపాధ్యాయులు క్లి యర్ వేకెన్సీల పాఠశాలలతో పాటు క్లస్టర్ పరిధిలోని పాఠశాలల తెలుగు సబ్జెక్ట్ ఖాళీలకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చారు. వీరి ప్రాధాన్యత క్రమంలో పాఠశాలల అలా ట్ మెంట్ జరగాల్సి ఉన్నప్పటికీ సీనియారిటీ ర్యాంకు ఉన్న వారికి ముందుగా కేవలం క్లియర్ వేకెన్సీలు ఉన్న పాఠశాలలను కేటాయించిన అనంతరం జూని యర్లకు దగ్గరగా ఉన్న క్లస్టర్ పోస్టులు కేటాయించారు. దీంతో ప్రాధాన్యత క్రమంలో సీనియర్లు ఆప్షన్స్ ఇచ్చి న పాఠశాలల కాదని క్లియర్ వేకెన్సీలకు వెళ్లడం జూని యర్లకు క్లస్టర్ ప్రాంతాల్లో అంటే వారికి పక్కనే ఉన్న పాఠశాలలో ప్రాధాన్యత కలిగింది. దీంతో ఉపాధ్యా య బదిలీ చట్టం 2025 కు గాని, బదిలీల చట్టానికి ఇచ్చిన 22 జీవో విధానాలకు గాని గత జీవో 23 విధానాలకు అనుసరించి గాని బదిలీలు జరగలేదనేది ఉపాధ్యాయుల వాదన. జిల్లాలో తెలుగు ఉపాధ్యా యులు 280 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకోగా వీరిలో 91 మందికి మాత్రమే బదిలీ జరిగింది. మిగి లిన వారికి సీనియారిటీ మేరకు అన్యాయం జరిగిం దని ఆందోళన చెందుతున్నారు. క్లస్టర్ ప్రాంతాలకు కాకుండా పాఠశాలకు జిల్లాకు శివారు ప్రాంతాలైన కంచిలి ఇచ్ఛాపురం కు బదిలీ కావటం మంచిదే అని ఉన్నతాధికారి ప్రశంసించడంతో ఉపాధ్యాయుల్లో ఆవేదన కట్టలు దించుకుని ఏ నిబంధన పాటించ కుండా అప్పటికప్పుడు మార్పులు చేస్తూ బదిలీలు చేసిన విధానాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఉపాధ్యాయులు బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పటికే డీఈఓ కు వినతి పత్రాన్ని కూడా అందించారు.

విజయవంతమైన వైద్యశిబిరం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలంలో వజ్రపుకొత్తూరు కె.కె.ఆర్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పైల మనోహర్ మాట్లాడుతూ గుండె వ్యాధి ఉద్దాన ప్రాంతంలో చాలా ఎక్కువగా ఉన్నాయని, దీనిని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం మనపై ఉందని అన్నారు. గుండెకు సంబంధించి ఎదైనా సమస్య ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు పజ్రపుకొత్తూరు టీడీపీ అధ్యక్షులు అరసవెల్లి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు



విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని పలాస నియోజకవర్గం జనసేన నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అర్హులైన వారికి పింఛన్ల పెంపుదల చేసి నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్లు పంపిణీ చేస్తున్నారని ఏడాదిలో చేసిన ఖర్చు రూ. 34 వేల కోట్లు ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ ఉపాధ్యాయులకు శుభవార్త చెప్పారని రాష్ట్రంలో 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం హామీ నెరవేర్చిన ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు దీపం-2 పథకం కింద 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పినట్లే ఇప్పటికి కోటి సిలిండర్లు డెలివరీ చేశారని అన్నారు. ఈ పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతులకు పోరాట కలిగించిన కూటమి ప్రభుత్వం, .అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టి ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు మరమ్మత్తులు చేశారని తెలిపారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేసి మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందజేశారని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు 5 రూపాయలకే భోజనం, అల్పాహారం పెట్టేందుకు 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారని మరో 61 అన్నా క్యాంటీన్ లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదానం.చెత్త పన్ను రద్దు. పేరుకు పోయిన 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలిగింపు కూటమి ప్రభుత్వం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి దీని కోసం 8,50,342 మంది రైతులకు రూ.13,584 కోట్లు చెల్లించిందని, ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు కూడా అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో చెల్లించి కూటమి. ప్రభుత్వం మాట నిలుపుకుందన్నారు. రూ.990 కోట్లు పంచాయతీల్లో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేసి రూ.4500 కోట్లతో గ్రామాల్లో మళ్లీ వెలుగులు నింపి 30వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని 78 ప్రాజెక్టుల ద్వారా రూ.9.20 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు 5.70 లక్షల ఉద్యోగాలకు అవకాశం కల్పించిందన్నారు.అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఎన్టీపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు కు శంకుస్థాపన, శ్రీ సిటీలో రూ. 5000 కోట్లతో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ. 65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. రాజధాని అమరావతికి కేంద్రం ద్వారా రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం పొందిందని, విశాఖకు రైల్వే జోన్ మంజూరు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికి 42 చోట్ల పనులు ప్రారంభించిందని తెలిపారు.ఉచిత ఇసుక పాలసీ ద్వారా నిర్మాణ రంగానికి ప్రభుత్వం ఊతం ఇచ్చిందని తెలిపారు. రైతులకు మళ్లీ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాల పంపిణీ పథకం,పాడి రైతుల కోసం రూ. 2 లక్షల సబ్సిడీతో షెడ్ల నిర్మాణం వంటివి చేపట్టిందన్నారు. కొత్త మద్యం విధానం ద్వారా జె బ్రాండ్లకు తిలోదకాలు ఇచ్చి నాణ్యమైన మద్యం పాలసీ తీసుకొచ్చిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల పౌర సేవలకు శ్రీకారం చుట్టిందని, దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంపు. వేద విద్యార్థులకు రూ.3 వేల భృతి, అర్చకుల జీతాలు రూ.15 వేలు, ఇమామ్లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు, పాస్టర్లకు రూ.5 వేలు, జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేలు చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళల రక్షణ కోసం శక్తి టీమ్స్ డ్రగ్స్, గంజాయి అరికట్టడానికి ఈగల్ విభాగం ఏర్పాటు ఏర్పాటు చేసిందని తెలిపారు.నవజాత శిశువుల కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీ కిట్లు పంపిణీ,ఈ నెలలో తల్లికి వందనం, అన్నదాత పథకాలు, అగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణతో ప్రపంచ రికార్డు సృష్టించడంతో పాటు రూ.4,500 కోట్లతో గ్రామీణ అభివృద్ధికి అడుగులు వేశారన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులుగా రూ.750 కోట్లు నేరుగా పంచాయతీలకు జమ కావడం, ఇంటింటికీ నీటి సరఫరా కోసం జల జీవన్ మిషన్ అమలు తదితర చర్యలు రాష్ట్రంలో గ్రామీణ పునర్నిర్మాణానికి బీజం వేశాయని పేర్కొన్నారు. ఇవి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే సాధించిన ఘనవిజయాలని కొనియాడారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

- ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : త్యాగ నిరతికి ప్రతీక బక్రీద్ అని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మదాఖాన్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా నగరంలోని జామియా మసీదులో ప్రత్యేక నమాజ్లు శనివారం నిర్వహించారు. ఈ నమాజ్లో జేసీ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ ఇస్లాం మత ధర్మం ఐదు మౌలిక సూత్రాలపై ఆధారపడి ఉందని, ఇందులో ఏ ఒక్కదానిని విస్మరించినా విశ్వాసం పరిపూర్ణం కాదన్నారు. ముస్లింలు రెండో పెద్ద పండగగా జరుపుకొనే బక్రీద్ త్యాగాల సందేశాన్ని తెలియజేస్తుందన్నారు. దేవుడు చూపిన మార్గంలో నడవాలని ఈ పండగ తెలియజేస్తుందన్నారు. మానవ జీవితానికి పరామర్థం లభించాలంటే ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. ఇది కేవలం వేడుక మాత్రమే కాదు, భక్తి, త్యాగం, ప్రేమ, సహనం, సమానత్వం, మానవత విలువల రూపం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ఇమామ్, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ వహాబ్, ఇమామ్ ముఫ్తి మొహమ్మద్. జియావుర్ రెహమాన్ రజ్వి, నగర టిడిపి మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీ పూర్వపు సభ్యులు బహదూర్ బాషా, టిడిపి మైనార్టీ నాయకులు రోషన్ భాష, ఎండి రఫీ, ముబారక్, షాను, షఫీ, షేక్ తాజ్ అహమద్, భాషా ఖాన్, ఆర్. టి ఖాన్, ముస్లిం మత పెద్దలు, నగర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

వార్డుల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు

- శంకుస్థాపనలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ. 12 లక్షల నిధులతో నిర్మించనున్న, సిసి రోడ్లు, కాలువల నిర్మాణాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూన రవికు మార్ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వార్డులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామ న్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు లేని ప్రాంతాలను గుర్తించి సత్వరమే నిర్మాణాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, కాంట్రాక్టర్ కూన ఆంజ నేయులు, టిడిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నంబాళ్ల కుటుంబాన్ని న్యూడెమోక్రసీ రాష్ట్ర బృందం పరామర్శ

విశాలాంధ్ర-టెక్కలి: సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావును రాజ్యం కర్కశంగా హత్య చేసిందని న్యూ డెమోక్రసీ బృందం స్పష్టం చేసిందినీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్ అన్నారు. శనివారం న్యూ డెమోక్రసీ రాష్ట్ర ప్రతినిధి బృందం నంబాల కేశవరావు స్వగ్రామం జియ్యన్న పేట వెళ్ళింది. ఆబృందం కేశవరావు తల్లిని పరామర్శించింది. ఈ సందర్భంగా వారు కేశవరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించింది. ఆ తల్లితో వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్నతల్లి గర్భశోకానికి గురైనా వేల మంది తల్లుల కన్నీరు తుడవడానికి ఆయన విశ్వమానవుడుగా మారాడన్నారు. ఆయన తల్లికి ఓదార్పు మాటలు చెప్పారు. కేశవరావు మరణం కన్నతల్లిగా మీ గర్భశోకం ఎలా వుందో వేలు లక్షల ఆదివాసీ తల్లులకు అంతకంటే శోకాన్ని మిగిలించ్చిందని ఆమెను ఓదార్చారు. కార్పొరేట్ ఫాసిజం దేశంలో సహజ వనరులును బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి మోడి సర్కార్ తగలబెడుతున్న విషయాన్నీ ఆమెకు చెప్పారు. మీ కొడుకు చితాభస్మాన్ని సైతం ఇవ్వని ఈ పాపిష్టి పాడు రాజ్యాన్ని ముమ్ముందు ప్రజలు సహించబోరని ఆమెకు ధైర్య వచనాలు పలికారు. అది కూడా ఇవ్వడానికి ఈ రాజ్యం భయపడి హిందూ మత సాంప్రదాయ ప్రకారం కర్మకాండ నిర్వహించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఓ పిడికెడు బూడిదను కూడా ఇవ్వని దుర్మార్గ రాజ్యానికి ప్రజలు రాజకీయ మరణ శాసనం రాసే రోజులు వస్తాయన్నారు. అంతిమ విజయం ప్రజలదేనని ప అన్నారు. తన కొడుకు నేరస్తుడు కాదనీ, ఎవరికీ ఎన్నడూ అపకారం చేయలేదనీ, అయినా తమను నేరస్తులుగా ప్రభుత్వం భవించి తమ కొడుకు శవాన్ని కూడా ఇవ్వక పోవడం చాలా అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పెద్దకర్మ చేసుకునే అవకాశం కూడా తమకు లేకుండా తమ ఊరిని పోలీస్ బాలగాలతో నింపి అవమానించ్చిందని ఆమె కంటతడి పెట్టుకొని మాట్లాడిన తీరు అక్కడ వున్న అందరిని తీవ్రంగా బాధించింది. ఆమెను న్యూడెమోక్రసీ బృందం ఓదార్చింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవ్ వున్నారు.

కొనసాగుతున్న ఐటీఐ అడ్మిషన్ కౌన్సెలింగ్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశాలకు ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో అడ్మిషన్ కౌన్సెలింగ్ కొనసాగుతుంది. మూడో రోజైన శనివారం నిర్వహించిన కౌన్సెలింగుకు 296 మంది హాజరుకావల్సి ఉండగా, 130 మంది హాజరై 77 మంది వివిధ ఐటీఐల్లో సీట్లు పొందారు. ఆదివారం 859 నుంచి 1035 ర్యాంకుల మధ్య గల 176 మందిని కౌన్సెలింగ్కు పిలిచారు. 5 న ప్రారంభమైన ఈ కౌన్సెలింగ్ 8వ తేదీతో ముగుస్తుండగా, నిర్దేశించిన తేదీల్లో అనివార్య కారణాల వల్ల కౌన్సెలింగ్కు హాజరుకాని వారి కోసం ప్రత్యేకంగా ఈ నెల 10న ఉదయం 9 నుంచి 11 గంటల మధ్య కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. జిల్లా ఉపాధి కల్పన శాఖాధికారి కె. సుధ, అడ్మిషన్ల కన్వీనర్, ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకరరావు పర్యవేక్షణలో ఈ కౌన్సెలింగు నిర్వహిస్తున్నారు.

పశువైద్య శిబిరాలు నిర్వహించాలి



విశాలాంధ్ర-నందిగాం : జూన్, జులై నెలల్లో గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకని పశు వైద్యాధికారులు పల్లెల్లో పశువైద్యశిబిరాలు నిర్వహించాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా గొర్రెలు, మేకల పెంపకందార్ల అధ్యక్షుడు కుజ్జ తాతయ్య డిమాండ్ చేశారు. నందిగాంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. వైద్యాధికారులు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను పంపిణీ చేయాలని ఎట్టి పరిస్థితుల్లోను ప్రైవేటు మందుల షాపుల వద్దకి పంపించకూడదని సూచించారు.

సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథక వాలంటీర్లకు అభినందనలు

విశాలాంధ్ర-మల్కాపురం : పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 5వ, తేదీన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ నిర్వహించిన సదస్సులో పాల్గొని, ప్రతిభ చూపిన సెయింట్ ఆన్స్ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులకు, వాలంటీర్లకు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ - హరిత పరిసరాలు అవగాహనతోనే సాధ్యం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, ఇతర ప్రోగ్రాం అధికారులు వై.అనసూయా దేవి, వి.అంజలీదేవి, ఎ.సంధ్యారాణి, ఎన్.నదియా పాల్గొని, వారి అభిప్రాయాలు తెలిపారని, అవి పలువురి ప్రశంసలను అందుకున్నాయి అని అన్నారు. సదస్సులో కళాశాలకు చెందిన 20మంది వాలంటీర్లు పాల్గొని, క్విజ్ మరియు పెయింటింగ్‌లో బహుమతులను కూడా పొందారని తెలిపారు. ఈ సందర్భంగా వీరందరినీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లీన్ తదితరులు పాల్గొన్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వాలంటీర్ల సేవలు అవసరం

అమెరికన్ కౌన్సిల్ జనరల్

విశాలాంధ్ర-విశాఖపట్నం : నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో స్వచ్ఛంద సేవకులు (వలంటీర్ల) సేవలు అవసరమని హైదరాబాదులోని అమెరికన్ కౌన్సిలేట్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ అన్నారు. శనివారం ఉదయం రిషికొండ బీచ్ వద్ద ఆంధ్ర విశ్వవిద్యాలయం అమెరికన్ కార్నర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ డే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కౌన్సిల్ జనరల్ విద్యార్థులు వాలంటీర్లతో కలిసి సాగర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, వాలంటీర్లతో కలిసి బీచ్ లో ఉన్న వ్యర్థాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న వాలంటీర్లను, విద్యార్థులను, నగర పౌరులను ఆమె అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆమె అన్నారు. ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు బీచ్ ను పరిశుభ్రంగా నిలపడానికి దోహదపడతాయని అన్నారు. వాలంటీర్లు ఉత్సాహంగా భాగస్వాములై ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల వారిని అభినందించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయ రావు మాట్లాడుతూ బీచ్ పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ డే కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగ సంచాలకులు ప్రొఫెసర్ ఎన్. విజయ్ మోహన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. హరినాథ్, ఎన్సీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.ఎం. యుగంధర్, అమెరికా కాన్సులేట్ జనరల్ హైదరాబాదు పబ్లిక్ డిప్లొమసీ అధికారిణి ఎమిలియా స్మిత్, అమెరికన్ స్పేసెస్ కోఆర్డినేటర్ మెలిస్సా సందుల, ఏయూ అమెరికన్ కార్నర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పాల్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు.

9న ఎంజిఎం లాన్‌లో యోగాసనాలు

విశాలాంధ్ర-విశాఖ : ఈనెల 9న ఎంజిఎం లాన్‌లో విఎంఆర్డీఏ ఆధ్వర్యంలో యోగాంధ్ర అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు బీచ్ రోడ్ వుడా పార్కు వెనుక ఉన్న ఎంజిఎం పార్కు లాన్‌లో జరిగే ఈ యోగాసనాల కార్యక్రమం లో నగర ప్రజలు అందరూ పాల్గొనాలని కోరారు. ప్రవేశం ఉచితమని, ముఖ్యంగా యోగా సంస్థలకు చెందిన గురువులు, యోగా అభ్యాసకులు పాల్గొనాలని కోరారు. పాల్గొనే వారు సోమవారం ఉదయం 6.30 గంటలకు ఎంజిఎం పార్కుకి చేరుకోవాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయరూ..?

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట: ముంగెన్నపాడు గ్రామ పంచాయతీలో రెండు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నాయి. అందులో పడమర వైపు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సగం ఇళ్ళకి కరెంట్ ఉత్పత్తి అవుతుంది. తూర్పు వైపు ఉన్న కరెంట్ ట్రాన్సఫర్ ప్రతీ రోజూ రాత్రి 10 గంటలకు ట్రాన్సఫర్ ఆగిపోతుంది. దీనికి కారణం ఉన్న విద్యుత్ కనెక్షన్లు అధికం కావడంతో లోడ్ ఎత్తలేక ట్రాన్స్‌ఫార్మర్ ఆగిపోవడంతో ఆ గ్రామ ప్రజలు అంధకారంలో మగ్గాల్సిన పరిస్థితి ప్రతీ రోజు కొనసాగుతోంది. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు స్పందన లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ గ్రామానికి చెందిన మక్క రమణమూర్తి గ్రామస్థుల తరుపున కోరుతున్నారు.

భజన చెట్టును రామాలయంలో ప్రతిష్ట

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలం మద్ది పంచాయతీలో తుని పొలం గ్రామంలో కొలువై ఉన్నటువంటి శ్రీ రామాలయం లో నూతనంగా తయారు చేయబడిన భజన చెట్టును స్థానిక భక్తులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సమక్షంలో ఘనంగా ఊరేగింపు జరిపి అనంతరం రామాలయంలో ప్రతిష్ట చేయడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులందరూ రామాలయంలో విశేష పూజలు, ప్రత్యేక పూజలు, రామ భజనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ రాంబాబు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు కాళ్ళ నగేష్ కుమార్, బుగత సత్యనారాయణ, గ్రామ పెద్దలు నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొనడం జరిగినది.

విలాస్కాన్ పాలెం సర్పంచ్ జనసేనలోకి జంప్

విశాలాంధ్ర-పద్మనాభం : రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాలన మరియు పంచాయతీ శాఖలో చేపట్టిన సంస్కరణలు నచ్చి శనివారం పద్మనాభం మండలం విలాస్కాన్ పాలెం పంచాయతీ సర్పంచ్ నల్లి సత్యవతి,నల్లి బంగారు నాయుడు భీమిలి ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ వీడి జనసేన పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శ్రీనుబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు,మూడో వార్డ్ అధ్యక్షులు అక్రమాన దివాకర్,విశాఖ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ వి బి నాయుడు,కుర్రాయి అనిల్,5వ వార్డ్ అధ్యక్షులు దేవర శివ,చింతపల్లి సోమేశ్ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

సారవకోట ప్రధాన రహదారిపై మురికి నీరు ప్రవాహం

విశాలాంధ్ర-జలుమూరు : శనివారం కురిసిన అకాల వర్షంతో మండల కేంద్రం సారవకోట ప్రధాన రహదారులపై మురికి నీరు ప్రవహించింది. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తపరిచారు. కొన్ని నెలలుగా మురికి కాలువల్లో పూడికలు తీయకపోవడంతోనే ఈ దారిద్ర్యానికి దారితీసిందని పలువురు ఆరోపిస్తున్నారు. వీధిలో ప్రజలు తిరుగుటకు ఈ అనర్థం కంపుతో ఇబ్బందులు పడ్డారు. రానున్నది వర్షాకాలం కనుక ప్రతి కాలువ పూడికలు తీతలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వర్షం బీభత్సం.... నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

- యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- విద్యుత్ పునరుద్ధించాం : ఏఈ అప్పలనాయుడు

విశాలాంధ్ర-ఆనందపురం : మండలంలో శనివారం కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ లైన్లు స్తంభాలు నేలకు ఓరిగాయి. గంబీరం 11 కెవి, బాకురుపాలెం గ్రామాల్లో, విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని, పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడటం వలన విద్యుత్ సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. కోలవానిపాలెంలో ఎల్టి స్తంభం విరిగిపోవడం, ఇంకా కొన్నిచోట్ల విద్యుత్ ఆటంకం ఏర్పడిందని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి స్తంభాలు, లైన్లు ,మార్పులు చేసి పలుచోట్ల విద్యుత్ అంతరాయం కలగకుండా పునరుద్దించామని అనందపురం ఎలక్ట్రికల్ ఏఈ ఎం.అప్పలనాయుడు తెలిపారు.

రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి: మండలం లోని బొరివంక గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహాన్ని ఎంఎల్ సి నర్తు రామారావు చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు.అలాగే సుమారు లక్ష రూపాయలు వెచ్చించి బస్సు షెల్టర్ మరమ్మత్తులు చేపట్టి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మా, వైసీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్,సర్పంచ్ శ్రీరాంప్రసాద్ , వైస్ ఎంపీపీ పూడి నేతాజీ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.